# విషాదహాస్యం

## - సాదత్ హసన్ మంటో

**1947 -**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. అంతేకాదు దేశవిభజన జరిగింది. మతమౌఢ్యం తలెత్తింది. హత్యలు, దోపిడీలు, మానభంగాలు యధేచ్ఛగా సాగాయి...

ఆధునిక ఉర్దూ కథాసాహిత్యానికి వైతాళికుడు సాదత్ హసన్ మంటో (1912-55).

మతకల్లోలాల్ని కళ్ళారా చూసే అవకాశం ఆ మహారచయితకు కలిగింది. విన్నవి, కన్నవి సంఘటనల ఆధారంగా చిన్న చిన్న హాస్యకథలు రాశాడు. ఈ హాస్యం వెనకాల విషాదం ఉంది. జాలి ఉంది. బాధ ఉంది. అన్నిటినీ మించి మతమౌఢ్యం మీద అసహ్యత ఉంది.

జ్యోతి పాఠకులకోసం వీటిని సేకరించి, అనువదించి మాకు అందజేసిన భద్రరావ్ పమ్మికి కృతజ్ఞులం. వీటిపై పాఠకుల అభిప్రాయాలను కోరుతున్నాం.

ఎడిటర్.

**కూలి:**

ఆ బజారులో అల్లర్లు తీవ్రమయి మొదలయ్యాయి, కనిపించిన ప్రతిదుకాణాన్ని దోచుకుంటున్నారు. కొట్లు తగులబెడుతున్నారు మంటలు, పొగ, హడావుడి

పోలీసులువచ్చారు. ఆపొగలో వాళ్ళకేదో స్పష్టంగా కనబడ్డంలేదు వాళ్ళు బరాలుకాలుస్తున్నారు, దూరంగా పొగ అవతలవైపు ఓ కాశ్మీరీకూలీ పరుగెత్తున్నాడు, అతని వీపుమీదబరువైనము ఉంది.



బూ గాలచప్పుడు వినిపించినకొద్దీ ఇంకా ఇంకా పరుగెడుతున్నాడు, ఏం చెయ్యాలో తెలియక ఒకపోలీసు పిష్టల్ తీసి పేల్చాడు. గుండు కూలీకితగిలింది. వీపుమీద మూట కిందపడిపోయింది. గాయంలోంచి రక్తం కారుతుంది. ఓసారి గాయంవేపు చూసుకుని మళ్ళీమూట వీపు మీదవేసుకుని పరిగెత్తడం మొదలెట్టాడు. పోలీసులు వెంటబడిపట్టుకుని స్టేషన్‌కుతీసుకెళ్ళారు. "మిగతావాళ్ళు ఖరీదైనవస్తువులెన్నో దొంగిలించారు. నేనుబియ్యం మాత్రమే తీసుకున్నాను. ఏడు, పదిరోజులు కడుపునిండా అన్నం తినొచ్చుకదాని- నన్ను వదిలెయ్యండి అని మళ్ళీబతిమాలాను.

పోలీసులు వినిపించుకోలేదు.

"అయితేసరే- బియ్యంమూట మీరుంచేసుకోండి. మూటమోసినందుకు నాకు కూలి ఇప్పించండి- నాలుగణాలు ఇస్తే నేనెళ్ళిపోతాను " అని నుదుటిమీది చెమటతుడుచుకుంటున్నాడు.

**రాంరాం:**

అల్లరిమూక అటుతిరిగి, ఇటుతిరిగి సర్ గంగారాం విగ్రహం వైపు వచ్చారు. విగ్రహాన్ని లాఠీలతోకొట్టారు. దానిమీద రాళ్ళువిసిరారు ఒకడు విగ్రహం మొహం మీద తారుపూశాడు, మరొకడు పాతచెప్పులతో దండతయారుచేసి విగ్రహానికి వెయ్యబోతున్నాడు.

అంతలో చేతిలో చెప్పులదండ ఉన్న అతనికి తుపాకిగుండు తగిలింది. అతను కిందపడిపోయాడు. పోలీసులు అతన్ని వెంటనే సర్ గంగారాం ఆసుపత్రిలో చేర్చారు.



**అమాయకత్వం:**

ట్రిగ్గర్ నొక్కాడు. పిస్టల్ పేలింది. కిటికీలోంచి తొంగిచూస్తున్న మనిషి నేలకూలాడు.

కాసేపుండి మళ్ళీ ట్రిగ్గర్ నొక్కాడు. పేలింది.

నీళ్ళు మోసుకుని వెడుతున్నతను నేలకూలాడు.

మూడోది.... గోడలో దూరింది.

నాలుగోది వెళ్లి ఓ ముసలామెకి తగిలింది. కనీసం అరుపైనా లేకుండా

ఆమె చచ్చి ఊరుకుంది.

అయిదు, ఆరు బుల్లెట్లు గురి తప్పాయి. ఎవరికీ తగల్లేదు. కాలుస్తున్న వాడికి కోపం వచ్చింది. అతనికంటికి ఓ చిన్నపిల్ల రోడ్‌మీద వెళుతూ కనిపించింది. అతను పిల్లకేసి గురిపెట్టాడు.



"అరె. ఏం చేస్తున్నావ్!" పక్కవాడు అడిగాడు.

"ఏం?"

"నీ పిస్టల్లో గుళ్ళులేవు తెలుసా?"

"నువ్ వొర్రీ అవకు. ఆ విషయం ఆ పిల్లకి తెలియదు."

## ఆరోపణ:

"ఏయ్-బ్లాక్‌మార్కెట్ రేటు పుచ్చుకుని కల్తీ పెట్రోలు ఇచ్చావు- ఒక్క షాపూ అంటుకుని చావలేదు."




## ఆహ్వానం:

ఆ బజారంతా తగులబడి పోయింది. ఒక్క షాపు మాత్రం కాలిపోకుండా మిగిలింది. ఆ షాపుముందున్న బోర్డుమీద ఇలారాసుంది.

"భవన నిర్మాణానికి కావలసిన సరుకులన్నీ ఇక్కడ లభించును."

## ముందుచూపు

ఓ హోటల్ ముందు అల్లరిజరిగింది వెంటనే ఓ పోలీసు జవాన్ని అక్కడికి పంపారు. తర్వాతరోజు ఓ షాపుముందు గొడవజరిగింది! పోలీసునిహోటల్నుండి షాపుదగ్గరకి మార్చారు. ఆ అర్ధరాత్రి ఓ లాండ్రీముందు మరో గొడవ జరిగింది. పోలీసుని షాపునుంచి లాండ్రీదగ్గరకి మార్చారు.

పోలీసుజవాను బాగాఆలోచించి "సార్-తర్వాత గొడవ ఎక్కడ జరుగుతుందో అక్కడ నాకు డ్యూటీ ఇప్పుడే వెయ్యండి." అనడిగాడు.



## హా స్వేచ్ఛ!

జనం దోచుకున్న వస్తువుల్ని తిరిగి లాక్కోడానికి పోలీసులు ప్రతిఇల్లూ గాలిస్తున్నారు. జనం భయపడి రాత్రిళ్ళు తమంతతామే వస్తువుల్నివీధిలో పడేస్తున్నారు. కొందరు దోచుకున్న వస్తువుల్ని పొరుగూళ్ళకు తరలిస్తునారు.

ఒకడు కిరాణాకొట్టునుంచి రెండుబస్తాల పంచదార దోచుకున్నాడు. రాత్రిపూట ఓ పంచదారబస్తా నూతిలోపడేసాడు. కొంతసేపుపోయాక రెండోబస్తానూతిలోకి వదిలేస్తూ తనుకూడా నూతిలో పడిపోయాడు.

అతని కేకలువిని జనంమూగారు. ఇద్దరు మనుషులు ధైర్యంచేసి నూతిలోకి దిగి- అతన్నిబైటికితీశారు కొన్నిగంటల తర్వాత అతను చనిపోయాడు.

మర్నాడు నూతిలోంచి నీళ్ళు తోడుకున్న వారి ఆనందానికి హద్దులేదు నీళ్ళు తియ్యగా ఉన్నాయి. ఆ రాత్రి వారంతా అతని సమాధిదగ్గర దీపంపెట్టారు.



## నీలోసగం-నాలోసగం

ఒకతను ఏందొరుకుతుందాని వెతుకుతున్నాడు. చివరికి ఓ పెద్దచెక్కపెట్టె అతని కంటబడింది. దాన్ని ఎత్తుదామనుకున్నాడు కాని ఒక్క అంగుళం కూడా లేవలేదు.

ఏమీ దొరకని మరొకడు అక్కడికి వచ్చి "నీకు సాయం చెయ్యనా?" అనడిగాడు.



## విశ్రాంతి:

"వాడుచావలేదు- చూడు ఇంకాఊపిరి పీలుస్తున్నాడు."

"పోనీరా- నాకింక ఓపికలేదు.

# ఖుషియా

మూలం
సాదత్ హసన్
తెలుగు
ఆకారం రామాచార్య

("ఖుషియా" కథ "సాదత్ హసన్ మంటో" అనే ప్రఖ్యాత ఉర్దూ రచయిత కథకి తెలుగు అనువాదం. మూల కథని హిందీలోకి తర్జుమా చేసింది శ్రీ మహావీర్ అయితే దానిని ప్రచురించింది హిందీ కథల పత్రిక "సారికా".

కీ. శే. మంటో, దేశ విభజనకు పూర్వం, బొంబే. ఢిల్లీ ప్రాంతంలో జీవించి, పాకిస్తాన్‌కి పోయిన ప్రఖ్యాత ఉర్దూ కథా రచయిత. ఈయన గురించి "సారికా" ఒక ప్రత్యేక సంచికనే ప్రచురించింది.

కథలు వ్రాసిన మంటో మీద పాకిస్తాన్ ప్రభుత్వం ఆ రోజులలోనే కోర్టులో (అశ్లీలంగా వున్నాయని) కేసు మోపింది. క్రింది కోర్టులు శిక్షలు విధించినా, పై కోర్టులు నిర్దోషిగా ప్రకటించాయి. అలాంటి విచారణకు హేతువయిన వాటిలో ఈ కథ ఒకటి. బొంబాయి జీవితం ఆధారంగా ఓ బ్రోకర్ అనుభవాన్ని అద్భుతంగా చిత్రించారీకథలో రచయిత.

మే 11, 1912 లో లూధియానా (పంజాబ్) ప్రాంతంలో జన్మించిన సాదత్ హసన్, అమృత్‌సర్, అలిగఢ్‌లలో చదువుకుని పెక్కు కథలు రాశారు. 18 ఆగస్టు 1954 లో మరణించారు.)

ఖుషియా ఆలోచనల్లో మునిగి వున్నాడు.

నల్లపొగాకు కల్సిన తమలపాకు బన్‌వారీ కిళ్ళీకొట్టులో కట్టించి ప్రక్కనే రాతి అరుగు మీద కూర్చున్నాడు. దినమంతా టైర్లు తదితర మోటారు వాహనాలకు పనికివచ్చే సామాన్లతో నిండివుండే ఆ అరుగు, రాత్రి ఎనిమిదింటికల్లా ఖాళీ అవుతుంది.

నెమ్మదినెమ్మదిగా తమలపాకు నములుతూ ఆలోచిస్తున్నాడు ఖుషియా. పళ్ళసందుల్లోంచి పొగాకు పూటుకల్సిన తమలపాకురసం నోటినిండా తొణకటంతో, తన ఆలోచనలు పంటి కొసలలోంచి తమలపాకు రసంలో




స్నానమాడ తున్నట్లనిపించింది బహుశా ఈ కారణంగానే ఉమ్మివేయకుండా వుండిపోయాడు.

నోటినిండా ఘాటు జివ్వుమంటూంటే

కొద్దిసేపటి క్రితం అనుభవాన్ని గూర్చి ఆలోచించసాగారు.

○ ○ ○

ఎప్పటిలానే, ఈ అరుగు దేరేముందు ఖత్‌వాడి లోని ఆయిదవ నెంబర్ వీధిలోకి పోయాడు. మంగుళూరునుంచి కొత్తగా వచ్చిన పిల్ల కాంతా ఆ వీధి చివర వుంటుంది. ఎవరో అన్నారు కాంతా ఇల్లు మార్చబోతోందని. అసలు తన వ్యాపారమే అలాంటిది. ప్రతి ఆడపిల్ల అలా తీసుకోవటం అవసరం. ఆ పని మీదే ఇందాక అక్కడికి వెళ్ళింది.

అతను తలుపు తట్టాడో లేదో, లోపలి నుంచి.

"ఎవరూ!?"

అన్న మాట వినబడటంతో "నేను ఖుషియాని" అన్నాడు.

మాట లోపలి గదిలోంచి వచ్చింది. కాసే పట్లో తలుపు తెరచుకోగానే ఖుషియా లోనికి చొరబడ్డాడు. కాంతా లోనుంచి గడియపెట్టాక ఖుషియా వెనుదిరిగి చూశాడు. దాంతో అతడి కంపరానికి మరో పరీక్ష అక్కర్లేదన్నట్లయ్యింది. కాంతా అతనిముందు నగ్నంగా నిలబడి వుంది వాస్తవంగానే నగ్నంగా వుందామె. ఓ చిన్న తువ్వాలు కప్పుకుంది. అసలది తువ్వాలు కప్పుకోవటం కూడా కాదు. ఎందుకంటే దాచుకోగలవన్నీ అతని భీతి చెందిన కళ్ళముందే వున్నాయి:

"ఏం ఖుషియా ఇలా వచ్చావు? ఏదైనా ముఖ్యమైన పనా? నే నిప్పుడే స్నానం చేయబోతున్నాను. కూర్చో, కూర్చో, బయటి చాయివాడితో చాయికోసం చెప్పి వచ్చేదాన్ని. ఆ మూహారామ్ ఇక్కడ్నుంచి పారిపోయాడు తెల్సా?"

ఎన్నడూ చూడనిదేదో తన కళ్ళు చూడటంతో ఖుషియా అదిరిపోయాడు. ఏం జవాబివ్వాలో తోచలేదు. హఠాత్తుగా వివస్త్రని చూసిన చూపులు ఆ దృశ్యాన్ని నింపుకుని ఎక్కడైనా దాక్కోవాలని ఆరాటపడ్తున్నాయి.

"ఊఁ.... నువ్వెళ్ళి స్నానం చేయి" ఆ తొందర్లో ఇంతే అనగలిగినా, ఆ వెంటనే తేరుకుని, "నీవీ స్థితిలో వుంటే తలుపెందుకు తీశావు? లోనుంచే మాటాడితే నేను తర్వాత కల్సుకునే వాణ్ణిగా! .... సరే .... నీవెళ్ళి స్నానం చేయి."

కాంతా నవ్వింది "నేను ఖుషియాని అని నువ్వంటే మనవాడేకదా ఏం పోయిందిలే రానీ.... అనుకున్నాను."

కాంతా నవ్వు ఇప్పటికీ గుండె మెదడులో నిండిపోయింది, ఇప్పటికీ కాంతా శరీరం మైనం బొమ్మలా కళ్ళముందు నిల్చిపోయింది. క్రమంగా ద్రవంలా కరుగుతూ అతనిలో ఇమడసాగింది.

ఆమె శరీరం ఎంత అందంగా వుంది! శరీరాన్ని అమ్ముకునే ఆడవాళ్ళుకూడా తమ శరీరాన్ని ఇంత సుందరంగా వుంచుకుంటారనే విషయం ఖుషియాకి మొదటిసారి తెల్సింది. ఈ విషయం కొంత గాభరా కల్గించినా, నగ్నంగా తనముందు ఆ మనిషి నిలబడి దే, ఏమాత్రం సిగ్గు బిడియం లేకుండా !...

"ఏం!?" అని తనకే అడిగింది పైగా! దీని జవాబు కాంతా ఇచ్చేసింది. "నేను, ఖుషియాని అని నువ్వంటే, మనవాడేకదా, ఏం పోయిందిలే రానీ... అనుకున్నాను!"

కాంతా, ఖుషియా ఒకే వృత్తికి చెందిన వాళ్ళు. అతను బేరం కుదిర్చేవాడు (బ్రోకర్) ఆమెకి. ఈ దృష్టితో తాను ఆమె వాడే.... కాని తనముందు అలా అవడానికి ఇది కారణం కాజాలదు! "ఏదైనా ముఖ్యమయిన పనా?" కాంతా ప్రశ్నలో మరో అర్థం వెతకసాగాడు.

దీనర్థం ఒకే సమయంలో ఎంత స్పష్టంగా, ఎంత అస్పష్టంగా వుండిదంటే ఏ ముఖ్య నిర్ణయమూ దీనిపై తీసుకోలేక పోయాడు. కాంతానగ్న శరీరమే కళ్ళల్లో కదలాడుతోంది. అది తబలాపై సాగదీసి బిగించిన చర్మంలా బిగువుగా వుంది ఆమె జారిపోయే చూపులలో ఏదీ లెక్క పెట్టనంత నిర్లక్ష్యం. ఆ విచిత్ర స్థితి లోను, తాను కోమలం, సుకుమారమైన కాంతా శరీరంపై గుచ్చుకునే చూపుల్ని పాతాడు. కాని ఆమె ఏమాత్రం చలించలేదు. శిలా సుందరిలా ఏ అనుభూతీ లేకుండా నిల్చుండి పోయింది

## కవితకి కార్టూన్ :




ఒక మగవాడు ఆమె ముందు నిల్చున్నా! మగవాడు మాత్రం దుస్తులు దాటి స్త్రీని చూడగల్గినా, దేవుడికే ఎరుక అలా ఊహల్లోనే మగవాడు ఎంతవరకు పోగలడో! కాని.... కాని ఆమె ఏమాత్రం స్పందించలేదు. పైగా ఆమె కళ్ళు... అప్పుడే లాండ్రీనుంచి స్నానమాడి వచ్చినట్లు! ఆమెకు కొంతైనా సిగ్గు, బిడియం వుండాల్సింది కొంతైనా తత్తరపాటు ఆమె కన్నుల్లో కన్పించాల్సింది! వేశ్య అనే ఒప్పుకున్నా, వేశ్యలంతా వివస్త్రలై నిల్చోరే!

బ్రోకర్ పనిచేస్తూ పదేళ్లు గడిపాడు ఖుషీరాం. ఈ పదేళ్ళలో ఆ వృత్తిలోవుండే ఆడవాళ్ళ సూత్రాలన్నీ తెల్సుకున్నాడు. మచ్చుకి పాయిధుని లోని చివరివాడలోని పిల్ల ఓ యువకుణ్ణి అన్నగా చెప్పుకుని వుంటోంది అందుకనే కాబోలు "అఛుత్‌కన్యా" (స్పృశించబడని కన్య)లోని రికార్డు.... *'కాహే కరతా మూరఖ్. ప్యార్ ప్యార్" (ఎందుకురా మూర్ఖుడా ప్రేమ ప్రేమ....) పాటని అరిగిన పాత డొక్కు పెట్టెమీద వాయించేది. ఆ పిల్లకు అశోక్‌కుమార్ మీద విపరీతమయిన ప్రేమ వుండేది. అలాగే దాదర్‌లో వుండే ప్యాంటు షర్టు వేసే అమ్మాయి సంగతి కూడా తెల్సు ఆ అమ్మాయి ప్రేమికుడు ఆవిడ కాళ్లు అందంగా 'మరాకో' ఉరఫ్ 'ఖూనే-తమన్నా'లో వేషంవేసిన ఇంగ్లీష్ తార కాళ్ళలా వున్నాయనటంతో ఆ వేషం వేసేది. ఆ సినిమా ఆ అమ్మాయి ఎన్నిసార్లు చూసిందో!

---

* రచయిత ఈ కథని 1940 ప్రాంతంలో రాశాడు. అప్పటికి ప్రస్తుతపు అశోక్‌కుమార్ హీరోగా వున్నాడు సినిమాల్లో. అశోక్‌కుమార్ కోసం 'అఠ్‌దిన్' 'ఆగోష్' మొదలైన సినిమాలకు రాశాడు ఈ రచయిత

మర్లిన్ డ్రిచెచ్ తన అందమైన కాళ్ళని రెండు లక్షలకు భీమాచేసి ప్యాంటు వేస్తుందని ఆవిడ ప్రియుడు చెప్పాడట

మజగాంవ్‌లో వుండే దక్షిణాది అమ్మాయి కథ కూడా తనకు తెల్సు. ఓ అందమయిన పిల్లాడ్ని కనాలనే కోరికతో, ఈ అమ్మాయి కాలేజీ కుర్రాళ్ళ వెనకే పడేది తన కోరిక తీరదని ఆవిడకు తెల్సు. దానిక్కారణం ఆమెకి పిల్లల్ని కనే యోగ్యతలేదు. అలాగే పగడాల లోలకులు వేసుకునే నల్లని మద్రాసీ అమ్మాయి మాత్రం! వచ్చిన రోజునే కొత్త మందుల్ని కొంటూ తాను తెలుపు కాలేనని తెల్సినా డబ్బు దండుగ చేస్తూ వుండేది.

వృత్తిలో వుండే అమ్మాయిల వివరాలు అన్నీ తనకు తెల్సు. కాని ఒకరోజు కాంతా కుమారి అనే అమ్మాయి నగ్నంగా తన ముందు కొస్తుందని మాత్రం ఎప్పుడూ వూహించలేదు. జన్మంతా కష్టపడ్డా జ్ఞాపకం రాని కష్టమైన అసలు పేరేదో గల ఈ పిల్ల తననిలా ఓరోజు ఆశ్చర్యంలో ముంచేస్తుందని ఏం తెల్సు తనకి?

ఆలోచిస్తూంటే— నోట్లో తమలపాకు రసం ఆసాంతం నిండి, అరగదీయబడ్డ పోక చెక్కలు, పళ్ళ కిందికి రాకుండా అటు ఆటు జారిపోనారంభించాయి. మెత్తని సిల్కు గుడ్డపై పన్నీటి బిందువులు అద్దినట్టు అతని చిన్న నుదురుపై చెమట చుక్కలు పొంగి వచ్చాయి. 'కాంతా' దృశ్యం తలుచుకుంటున్నప్పుడల్లా ఓ రకమయిన బెదురు వచ్చేది. తనని అవమానించినట్లు అనిపించేది.

ఇది అవమానం కాక మరేమిటి? ఓ ఆడపిల్ల వివస్త్రై ముందు కొచ్చేసి... "నువ్వు ఖుషి " అనేసోంది: ఖుషియా కాదు, తానో దిండు అయిపోయాడు '! అనుకున్నాడు ఖుషియా.

o o

నకు జరిగింది అవమానమే కొచ్చాడు ఖుషియా. తాను వుండే మనిషయినా, తనను మగవాడిగానే గుర్తించాలి. తరాలుగా వస్తున్న అర్థుని స్త్రీ తనముందు పాటించాలి.

ఎప్పటిలాగా ఇల్లు మారేదీ, ఎక్కడికి మారేది తెల్సుకునేందుకే తాను కాంతా దగ్గరికి పోయింది. కేవలం వ్యాపార సంబంధంగానే తాను పోయింది.

తలుపు తట్టినప్పుడు లోపల ఏంచేస్తుందో అనే ఆలోచన .కనుక అప్పుడు తనకు వచ్చి వుంటే మహా అయితే ఇలా అనుకునేవాడు:

—తలకు గుడ్డ చుట్టుక పడుకుని ఉండాలి.

—తలలో పెట్టుకున్న బన్‌ని వెంట్రుక ల్లోంచి వేరు చేస్తూండాలి.

—తన ముక్కు భరించలేనంత వాసన వేస్తున్నా చంకలోని రోమాన్ని హేర్ రిమూవర్‌తో శుభ్రం చేస్తుండొచ్చు.

—మంచంపై ఒక్కతీ కూర్చుని, పేక పర్చి పేషంస్ ఆటలో నిమగ్నమై ఉండాలి.

ఇంతకన్నా అతని బుర్రలోకి మరో ఆలోచనే రాదు. ఎందుకంటే కాంతా తనతో ఇట్లా మరొకర్ని వుంచుకోదని అతనికి తెల్సు కాని ఇలా జరుగుతుందని ఆతను వూహించనే లేదు. ఏదో పనివుండి వెళ్తే కాంతా- దుస్తులేసుకునే కాంతా, ఎప్పుడూ గుడ్డల్లో కన్పించే కాంతా తనముందు వివస్త్రంగా.... సంపూర్ణ వివస్త్రగా!? ఓ చిన్న తువ్వాలు అంతాదాచలేదుగదా! ఇదెలా అన్పించిందంటే తొక్క చేతిలో వున్నా అరటి పండు తన కెదురుగా నేలపై వాలినట్టు. కాదు అతనికి మరోలా అన్పించింది.... తానే స్వయంగా నగ్నంగా అయినట్టు. కథ ఇక్కడితో ఆగితే ఆశ్చర్యపడేవాడు కాదు. పేచీ ఎక్కడంటే ఆ మనిషి "నేను ఖుషియాని అని నువ్వంటే మగవాడేకదా ఏం పోయిందిలే రానీ... అనుకున్నాను" అంది! ఈ మాట అతన్ని తినేయడం మొదలెట్టింది.

పైగా ఆమె నవ్వటం కూడాను ...! తన లాగే తన నవ్వు నగ్నంగా వుంది. ఆ నవ్వే కాదు, ఎంతవరకు ఆమె శరీరం కన్పించిందంటే ఒళ్ళంతా చిత్రిక పట్టారా అన్పించింది.

చిన్ననాటి అనుభవం ఒకటి గుర్తొచ్చింది ఖుషియాకు. పొరుగున వుండే ఓ ఆవిడ "ఖుషియా బాబూ ఈ బకెట్‌నిండా నీళ్ల తీసుకురా" అనేది. తీరా నీళ్ల తెచ్చాక ఓ పలుచని ధోవతి అడ్డు తెరవెనక నుంచి: "లోని కొచ్చి నా ప్రక్కన ఆ బకెట్ వుంచు నా కళ్ళకంతా సబ్బుందిరా అబ్బీ" అనేది. లోనకెళ్ళి బకెట్ వుంచేవాడు. సబ్బు నురగల్లో వున్న ఓ వివస్త్ర స్త్రీ అతనికి కనిపించినా, ఏ మనోవికారమూ కల్గేదికాదు ఆ రోజుల్లో.

అయితే తాను ఆ రోజుల్లో చిన్నబాబు. చిన్న పిల్లాడికి, పురుషుడికి తేడా వుంటుంది! పిల్లలతో ఎవరు చాటుగా వుంటారు? కాని ఇప్పుడు తాను మగవాడు. ఇప్పుడు ఇరవై ఎనిమిదేళ్ల తనకు. ఇంత వయసుగల వాడి ముందు మసలి స్త్రీ కూడా అలా చేయదు.

తననేమనుకుంది కాంతా? నవయువకుడిలో వు దేవన్ని తనలో లేదనా? అకస్మాత్తుగా కాంతాని అలా చూసినప్పుడు కొంత కలవర పడిన మాట నిజమైనా, తాను దొంగలా చూడగలిగిన త చూడలేదా? ఆ గాభరాలోనూ పది రూపాయల్లో కాంతా పెద్ద ఖరీదేంకాదని తాను అనుకోలేదా? దసరానాడు, బ్యాంకు బాబు రేటు రెండు రూపాయలు తగ్గలేదని వెళ్ళిపోయి నందుకతను ఓగాడిద అని తాను అనుకోలేదా! తాను పొందే అనుభూతి లోని ఎముకల్ని ఝళిపిస్తోంది ... అలాంటి తనని ఏం అనుకుని ఆమె గుజారు యువతి తన సర్వస్వం దర్శన మిచ్చింది!?

కోపం పెరగటంతో నోట నిండిన తమల పాకు రసం రోడ్డుపై తుపుక్కున ఉమ్మేశాడు. అక్కడంతా మరకలు విస్తరించాయి. ఉమ్మేసి లేచాడు.... ఆ అసహనంలో తన ఇంటికేసి నడిచాడు.

o o o

ఇంట్లో స్నానం అదీ చేసి, కొత్త ధోవతి కట్టాడు. అక్కడే వున్న మంగలి షాపులో తల దువ్వుకొన్నాడు. ఆలోచన తెగకుండానే కుర్చీలో కూర్చుని, క్షురాడిని గడ్డం గీయ మన్నాడు. "ఏం భాయి, పొద్దున్నే కదా నేను

కవితకి కార్టూన్ :




గడ్డం గీసింది, మర్చిపోయావా!"... క్షురా డనడ తో గడ్డానికి చేత్తో ఎదురు రాసుకుంటూ గంభీరంగా "అసలు నున్నగా గీయలేదు...." అన్నాడు ఖుషియా.

నున్నగా గడ్డం గీయించి, పౌడర్ అద్దించి మంగలి షాపులోంచి బయటపడ్డాడు ఎదురుగా టాక్సీస్టాండు. బొంబాయి ఆనవాయితీ ప్రకారం "ష్ ... హుష్...." పిలుపులతో టాక్సీని పిలిచి లోనికి చేరాడు "ఎక్కడికి వెళ్లాలి సార్?" 'సార్' అనే మాట ఖుషియాని మరింత ఉత్సాహ పర్చింది. స్నేహ పూర్వకంగా "ముందు లేమింగ్టన్ రోడ్డుమీదుగా ఒపేరా హవున్‌కి పోనీ" అన్నాడు. లేమిగ్టన్ రోడ్డు చివరకు చేరగానే "ఎడంవేపు పోనీ" ఆర్డ రిచ్చాడు.

టాక్సీ ఎడంవైపు తిరిగింది డ్రైవర్ ఇంకా గేరుమార్చే ప్రయత్నంలో వుండగానే "ఆ ఎదురుగా కన్పిస్తున్న స్తంభం దగ్గర ఆపేయి" అన్నాడు ఖుషియా. టాక్సీ స్తంభం చేరి ఆగటంతో, ఖుషియా అక్కడి కిళ్ళీకొట్టుకెళ్ళి, కిళ్ళీ తీసుకుని, ప్రక్కనేవున్న వ్యక్తితో మాట్లాడి అతన్ని టాక్సీలోకి తెచ్చాడు. వెంటనే మళ్ళీ టాక్సీ కదిలింది. అలా టాక్సీ ఎన్నో మలుపులు, వీధులు తిరిగి చివరికి

# ఐక్యం !

కారుపాదాల క్రింద
నలిగే హృదయాల్ని-
మొలకెత్తినప్పటినుంచీ
కుక్కర్‌లో కేకేసేదాకా
వడ్లగింజల జీవితాల్ని
అక్షరాలలో నిక్షిప్తం చేసుకుంటూ
ఈతరం చరిత్ర వ్రాయడానికి-
అడవిలో చెట్టుకు వేలాడుతున్న
శరీరాల్ని-
వీధిలో నరకబడ్డ దృశ్యాల్ని-
తెగిన తలల్లో దాక్కున్న ఊపిరిని
తీగెనోటపై భద్రపర్చుకుంటూ
ప్రజా జాతీయ గీతం కావడానికి-
నన్ను వదపోత కళ్ళ కన్నీళ్ళు
కాలరుద్రుణ్ణి చేస్తున్నాయ్-
రోడ్లచుట్టూ
గోడలమీద జ్వలిస్తున్న బీజాక్షరాలు
గుండెగుండెకు ఆయుధాలు
పంచుతున్నాయ్-
ఇక నాకు నేనే కంపించి
స్తంభాలమధ్య వేలాడుతున్న
వైరుముక్కలో ఐక్యమైపోతా
నా కనుగుడ్డు బల్బుతో
ఈ అనంత నిశీధ ప్రపంచాన్ని
వెలిగించుకోడానికి.

-నాళేశ్వరం శంకరం

ఖుషియా కోరిక ప్రకారం ఆగింది. అక్కడ ఫుట్‌పాత్ మీద కొందరు పడుకుని వున్నారు.

"ఊఁ నువ్వెళ్ళి త్వరగా రా. నేనిక్కడ ఎదురు చూస్తూంటాను" వెంటవచ్చిన వ్యక్తికి చెప్పాడు ఖుషియా. తోచక బీడీ వెలిగించి కాసేపు వుండి బయటికి విసిరేశాడు. కలవరం చెంది వున్న ఖుషియాకి టాక్సీ ఇంజన్ ఆపనట్లనిపించింది, గుండెలోని దడ అలజడి వల్ల. బిల్లు పెంచేందుకే ఇంజన్‌ని డ్రైవర్ ఆపలేదనిపించింది అతనికి. "ఇంజన్ అలా వుంచేసి ఎంత ఎక్కువ సంపాదిద్దామని?!" డ్రైవర్‌ని ఉద్దేశించి అన్నాడు.

"సేఠ్! ఇంజన్ ఎప్పుడో ఆపేశాను" —

తప్పు గ్రహించడంతో లోని అలజడి మరింత పెరిగింది. ఆ వెంటనే నిగ్రహించుకుని డ్రైవర్ భుజంపై చెయ్యివేసి, "చూడు, ఇప్పుడో అమ్మాయి వస్తుంది ఎక్కిన వెంటనే టాక్సీని రయ్యిన పోనివ్వాలి.... భయపడొద్దే !"

ఇంతలో ఎదురుగా వున్న ఇంట్లోంచి ఇద్దరు వ్యక్తులొచ్చారు. అందులో ముందున్నది ఖుషియా వెంటవచ్చినతను. రెండవది కాంతా. కాంతా నలుపురంగు చీర కట్టుకుంది.

o o o

ఖుషియా, టాక్సీలో ఓ మూలకు జరగటం, కాంతా లోనికి రావటం బయటి వ్యక్తి కారు తలుపు మూయటం క్షణంలో జరిగిపోయింది.

"ఖుషియా!.... నువ్వా!?!..." అన్న కాంతా కేకలాంటి అరుపు వినిపించింది.

"ఆఁ!.... నేనే"

"కానీ నీకు నా డబ్బు ముట్టిందిగా!!"

ఖుషియా దృఢస్వరంతో డ్రైవర్‌ని ఆదేశించాడు. "చూడు, టాక్సీని జూహూ బీచ్‌కి పోనీ."

డ్రైవర్ టాక్సీ స్టార్ట్ చేశాడు ఆ గొడవలో కాంతా మాటలు వినిపించలేదు.

ఖుషియా స్నేహితుణ్ని అక్కడే వదిలి, ఒక్క కుదుపుతో టాక్సీ ముందుకు బయల్దేరింది.

మోటారు టైర్లు గ్రటా క్రించే ఇదివరకటి అరుగు మీద ఖుషియాను ఎవ్వరూ ఆపై చూడలేదు.

● సాదత్ హసన్ మంటో కథ



# సకీనా

అనువాదం:
● జింబో

**అమృతసర్ నుంచి మధ్యాహ్నం రెండు గంటలకి బయల్దేరిన ప్రత్యేక రైలుబండి ఎనిమిది గంటల తరువాత ముగల్‌పుర లాహోర్ చేరింది. ఈ మధ్యలో ఎంతో మంది. గాయపడ్డమూ, చనిపోవడమూ, మరెంతో మంది తప్పిపోవడం జరిగింది.**

ఆ రోజు తెల్లవారి పది గంటల ప్రాంతంలో సిరాజుద్దీన్ స్పృహలోకి వచ్చాడు. అతను కటికనేల మీద పడుకుని వున్నాడు. తనచుట్టూ అంతమంది ఎందుకు గుమికూడి వున్నారో అతనికేమీ అర్థం కాలేదు. అక్కడున్న పరిస్థితి అతనికేమీ అర్థంకాలేదు. కొత్తవాళ్లకి అతను ఓ జ్ఞానముద్రలో వున్న మనిషిలా కన్పిస్తుండ వచ్చు అప్పుడు. కానీ సిరాజుద్దీన్ వున్న పరిస్థితి వేరు. అంతులేని అగాధంలో కూరుకుపోయిన షాక్‌లో వున్నాడు సిరాజుద్దీన్.

కొద్దిసేపటికి అతనికేదో గుర్తుకొచ్చింది. క్రితం రోజు జరిగిన సంఘటనలు ఒకటొకటే అతని స్మృతి పథంలో మెదల సాగాయి. ఆయుధాల్తో ముట్టడి... దహనాలు.. తప్పించుకు పారిపోవడం.. రైల్వే స్టేషన్.. రాత్రి...సకీనా... అతను వెంటనే
లేచి సకీనా కోసం కాందిశీకుల గుంపులో వెతకసాగాడు.

సకీనా... సకీనా అంటూ గంటల తరబడి వెతికాడు. కానీ ఆమె జాడ ఎక్కడ కన్పించలేదు.

అక్కడంతా ఏమీ అర్థం కాని గందరగోళ పరిస్థితి. కన్పించకుండా పోయిన కూతుళ్ళకోసం, కొడుకుల కోసం, తల్లుల కోసం, భార్యలకోసం వెతుకులాట కన్పించ సాగింది. ఆ గుంపునుంచి దూరంగా వెళ్ళి నేలమీద కూర్చుని వివరంగా ఆలోచించ సాగాడు సిరాజుద్దీన్. సకీనాను ఆమె తల్లిని తను ఎక్కడ వదిలిపెట్టి బయల్దేరాడు. మెరుపులాగా ఏదో గుర్తొచ్చింది. చనిపోయిన భార్య, కోసివేయబడ్డ ఆమె కడుపు ఎంత భయానక దృశ్యం.

అతనిభార్యని అతని కళ్ళముందే చంపేశారు. చివరి క్షణాల్లో భార్య చెప్పిన మాటలు ఇంకా అతని చెవుల్లో గింగురుమంటూనే వున్నాయి. 'నన్నికడే వదిలిపెట్టి సకీనాని తీసుకొని మీరు వెళ్ళిపొండి.. వెళ్ళిపొండీ..'

అప్పుడు సకీనా తను ఇద్దరమూ పారి పోవడమూ, పరిగెత్తుతుండగా సకీనా 'దుపట్టా' పడిపోవడమూ, తను దాన్ని అందుకునే ప్రయత్నం చేస్తుంటే— 'పోతే పోనీ నాన్న' అని సకీనా అనడమూ అన్నీ గుర్తు కొచ్చాయి.

అతని జేబులో ఏదో ఉబ్బుగా కన్పించింది. తీసి చూశాడు. అది సకీనా దుపట్టా. దుపట్టా వుంది కానీ సకీనా ఏదీ..?

ఏమీ గుర్తుకురావడం లేదు అతనికి. ఆమెని తీసుకుని రైల్వే స్టేషన్‌కి వచ్చాడా? ఆమె రైలు పెట్టెలోకి ఎక్కిందా? దుండగులు రైలుని ఆపి ఆమెను తీసుకొని వెళ్ళారా?

అతని మనస్సునిండా అన్నీ ప్రశ్నలే, తప్ప సమాధానాలు లేవు. అతనిలో దుఃఖం పొంగి పొర్లుకొస్తుంది. ఏడుద్దామనుంటే కూడా అతని కళ్ళలో కన్నీళ్ళు లేవు. ఎవరిదన్న సహాయం కావాలనిపించిందతనికి.

కొన్ని రోజుల తరువాత అతనికి సాయుధులైన ఎనిమిది మంది యువకులు కనిశారు. వాళ్ళవెంట ఒక ట్రక్ కూడా వుంది. సరిహద్దు అవతల పక్కనున్న ఆడవాళ్ళని, పిల్లల్నీ తీసుక వస్తున్నామని, తీసుకొస్తామని వాళ్ళు సిరాజుద్దీన్‌కి చెప్పారు.

సకీనా వివరాలు వాళ్ళకి చెప్పాడు. తన లాగా కాక వాళ్ళమ్మలా అందంగా, ఆరోగ్యంగా వుంటుందనీ, పెద్దకళ్ళూ, పొడవైన నల్లటి వెంట్రుకలు వుంటాయనీ, ఎడమ చెంప మీద అందమైన పుట్టుమచ్చ వుంటుందనీ, పదిహేడు సంవత్సరాలుంటాయనీ, ఎలాగైనా మా అమ్మాయి సకీనాను వెదికి తీసుకరమ్మని వాళ్ళకి చెప్పాడు సిరాజుద్దీన్.

'నిజంగానే, మీ అమ్మాయి బతికి వుంటే తప్పక ఆమెని తీసుక వస్తామని' ఆ యువకులు సిరాజుద్దీన్‌కి వాగ్దానం చేశారు.

ఆ యువకులు సకీనా గురించి చాలా చాలా వెదికారు. వాళ్ళ ప్రాణాలను తెగించి, ట్రక్కులో అమృత్‌సర్ నుంచి ఎందరో

ఆడవాళ్ళనీ, పిల్లల్నీ క్యాంప్‌కి తీసుకవచ్చారు. సకీనా వాళ్ళకి ఎక్కడా కనిపించలేదు.

ఆ యువకులు మళ్ళీ అమృత్‌సర్ వెళ్ళినపుడు రోడ్డు పక్కన ఓ యువతి కనిపించింది. వీళ్ళని చూసి ఆమె భయంతో పరుగెత్తసాగింది. ట్రక్కు ఆపుకుని, కిందికి దుమికి ఆమె వెంబడి పరుగెత్తి చివరికి ఆమెను పట్టుకున్నారు. ఆమె చాలా అందంగా ముద్దుగా వుంది. ఆమె ఎడమ చెంప మీద అందమైన పుట్టుమచ్చ కూడా వుంది.

'భయపడకు, నీ పేరు సకీనా కదూ' అన్నాడు ఆ యువకుల్లో ఒకడు. ఆమె ముఖంలో రంగులు మారాయి. వాళ్ళు గురించి అంతా చెప్పిన తరువాత తను సకీనానే అన్న విషయం ఒప్పుకుంది ఆమె.

ఆ యువకులు ఆమెతో చాలా దయగా వున్నారు. ఆమెకు కావల్సిన ఆహారమూ పాలూ ఇచ్చారు. ఆమెని ట్రక్కులోకి ఎక్కించారు. ఎలాంటి ఆచ్ఛాదన లేకుండా వున్న ఆమె రొమ్ముల్ని కాపాడుకోవడంలోని అవస్థని గమనించి ఆ యువకుల్లో ఒకడు అతని 'జాకెట్' ఆమె కిచ్చాడు కప్పుకోవడానికి.

చాలా రోజులు గడిచిపోయాయి. కూతుర్ని గురించిన సమాచారం ఏమీ తెలియలేదు సిరాజుద్దీన్‌కి. ప్రతిరోజూ ఒక క్యాంపు నుంచి మరో క్యాంపుకి తిరుగుతూ సకీనా కోసం వెతకడం. ఆ సాయుధ యువకులకి తన కూతురు దొరుకాలని ప్రార్థించడం అతని నిత్యకృత్యమైపోయింది.

## 'అనువాద' రచయిత(త్రి)లకో ఆహ్వానం

మీ 'జ్యోతి' ప్రతినెలా అనువాద కథల్ని తప్పనిసరిగా ప్రచురించడానికి నిర్ణయించింది మీ నుంచి మంచి అనువాద కథల్ని ఆహ్వానిస్తోంది. కథతో మూల రచయిత(త్రి) ఆమోదం కూడా మీరు పొందితే బాగుంటుంది. లేని పక్షంలో కథ నచ్చితే ఆ రచయిత(త్రి) అనుమతి మేమే పొందుతాం.

ఎడిటర్

మా చిరునామా:
'అనువాదకథ'
ఎడిటర్ 'జ్యోతి' (మాసపత్రిక)
విద్యానగర్, హైదరాబాద్‌—20

ఆ యువకులు చెప్పిన మాటలు ఎప్పుడూ అతని చెవుల్లో గింగురుమంటూనే వున్నాయి. 'నీ కూతురు నిజంగా బతికి వుంటే తప్పక తీసుకవస్తాము.'

ఒకరోజు ఆ యువకులు అక్కడ క్యాంపులో అగుపించారు. వాళ్ళు అక్కడి నుంచి వెళ్ళిపోవడానికి సిద్ధంగా వున్నారు. 'బాబా' అని వాళ్లలో ఒకర్ని పిలుస్తూ 'నా కూతురు సకీనా జాడేమైనా తెల్సిందా' అనడిగాడు.

'ప్రయత్నిస్తున్నాం.. ప్రయత్నిస్తున్నాం..' అని చెప్పారు ఆ యువకులందరూ.

వాళ్ళకి జయం కలుగాలని మరోసారి అల్లాని ప్రార్థించాడు సిరాజుద్దీన్.

ఆ రోజు సాయంకాలం క్యాంపులో హడావుడి కలకలం కన్పించింది. ఓ యువతి శరీరాన్ని మోసుకుంటూ వెళుతున్న నలుగురు యువకులు కన్పించారు సిరాజుద్దీన్‌కి. అక్కడికి దగ్గర్లో వున్న రైలు పట్టాల దగ్గర ఆమె స్పృహ తప్పిపడిపోయి వుందట. ఆమెని వాళ్ళు క్యాంప్ హాస్పిటల్‌కి తీసుకవెళుతున్నారు. సిరాజుద్దీన్ వాళ్ళని అనుసరించాడు.

అతను కొద్దిసేపు హాస్పిటల్ బయటే నిలిచివుండి లోపలికి వెళ్ళాడు. ఆమె ఓ రూంలో స్ట్రెచర్‌పైన పడుకొని వుండటం గమనించాడు.

దీపం వెలిగించారు. అక్కడ పడుకున్న ఆమె ఎడమ చెంపమీద పుట్టుమచ్చ వుంది.

'సకీనా' అన్నాడు సిరాజుద్దీన్ భయాందోళనంతో కూడిన గొంతుతో.

దీపం వెలిగించిన డాక్టర్ సిరాజుద్దీన్ కేసి కన్నార్పకుండా చూశాడు.

'ఆమె తండ్రిని నేను' తొట్రుపడుతూ చెప్పాడు.

అచేతనంగా పడివున్న ఆమె శరీరానికేసి చూస్తూ ఆమె నాడిని పరీక్షించాడు డాక్టర్.

సిరాజుద్దీన్‌కి కిటికీ చూపిస్తూ 'ఖోలో' అన్నాడు డాక్టర్.

ఆ మాట వినగానే అచేతనంగావున్న ఆ యువతిలో కొంచెం కదలిక కన్పించింది. యాంత్రికంగా ఆమె తన నడుము దగ్గర వున్న శల్వార్ ముడి విప్పడానికి వెతుకులాడ్డం కన్పించింది. కదలలేని స్థితిలో వున్న చేతుల్తో అతిమెల్లిగా ఆమె నాడాని వదులు చేసి, దాన్ని కిందికి లాగి తొడల్ని బహిరంగం చేసింది.

**'ఆమె బతికే వుంది. నా కూతురు బతికే వుంది' సిరాజుద్దీన్ ఆనందంగా కేకవేశాడు.**

**డాక్టర్‌కి చల్ల చెమటలు పట్టాయి.**


## కథకులకో విజ్ఞప్తి – ప్రచురించిన కథకు – 150 రూపాయలు

ఇంటింటి మాసపత్రిక
మీ కథలను ఆహ్వానిస్తోంది
కథ పదిపేజీలకు మించకుండా ఉండాలి
మీ కథ వచ్చిన 15 రోజుల్లోపలమీకు జవాబు అందుతుంది
కథ 'జ్యోతి' సంపాదకవర్గానికినచ్చితే ఆమోదంతోపాటు వెంటనే
మీకు 150 రూపాయల చెక్కు పంపిస్తాం.

—ఎడిటర్

# విభజన - సాదత్ హసన్ మంటో

**విభజన**

ఉదయం పూట సరదాగా నా ఇంటి నుంచి లారెన్స్ గార్డెన్ వరకు నడుద్దామని బయల్దేరాను. దారిలో ఎదురైన దృశ్యాలు చూసి నా దేశం ఎంతో మారినట్టనిపించింది. ఇది ముందు నుంచి వున్న దేశమే అయినా హిందుస్తాన్ నుంచి విడిపోయి 'జిందాబాద్' అయిన పాకిస్తాన్‌ని కొత్తగా చూస్తున్నాను. నా దేశం స్వేచ్ఛ పొందిన ఆనందం అడుగడుగునా కన్పిస్తోంది. కరెంటు స్తంభాలపైన, వంతెనల మీద, ఇంటి మిద్దెలపై, చివరికి శౌచాలయాల మీద కూడా 'పాకిస్తాన్ జిందాబాద్' అన్న నినాదాలే కన్పిస్తున్నాయి. అంతేకాదు ప్రతి బోర్డు మీద సూచనలు, హెచ్చరికల ముందు కూడా ఇదే నినాదం వుంది.

"పాకిస్తాన్ జిందాబాద్ - ఇది మహిళల ప్రాంతం" "పాకిస్తాన్ జిందాబాద్ - ముహాజిర్ (భారతీయ శరణార్థి) హెయిర్ కటింగ్ సెలూన్" "పాకిస్తాన్ జిందాబాద్ - రోగుల ఆస్పత్రి", "పాకిస్తాన్ జిందాబాద్-ఈ అంగడి అన్వర్ హుసేన్ అనే ముహాజర్‌కి కేటాయించబడింది" ఇలా స్థలం, సందర్భంతో నిమిత్తం లేకుండా జిందాబాద్‌లు చెప్పటం ఓ ఫ్యాషన్‌గా మారిపోయింది. చివరికి ఓ ఖాళీ ఇంటి గోడ మీద కూడా జిందాబాద్ అని రాశారు భారతీయ శరణార్థులెవరూ ఆక్రమించకుండా.

అప్పటికింకా బజార్లో చాలా అంగళ్లు తెరవనే లేదు. ఓ మిఠాయిల అంగడి తెరిచి వుండడం చూసి లస్సీ తాగుదామని అక్కడికెళ్లాను. అక్కడున్న టేబుల్ ఫ్యాన్ గోడ వైపు గాలి విసురుతోంది. నాకు ఆశ్చర్యమేసింది. ఖాళీ గోడకు గాలి ఎందుకని అంగడివాణ్ణి అడిగాను. అతడు నన్నొక దేశద్రోహిని చూసినట్టు చూస్తూ "నీకు కళ్లు కన్పించడం లేదా?" అని కసిరాడు.

నేను కళ్లు పెడల్పు చేసి చూశాను. అవును నేను గుడ్డివాణ్ణే. ఆ గోడ ఖాళీగా లేదు. దానికి మన జాతిపిత మహమ్మద్ అలీ జిన్నా ఫొటో వేళ్లాడుతోంది. ఆ ఫ్యాన్ ఆ ఫొటోకి చెమటలు పట్టకూడదని గాలి విసురుతోంది.

"పాకిస్తాన్ జిందాబాద్" నేను గట్టిగా నినాదం చేసి లస్సీ తాగకుండానే బయటికొచ్చేశాను. దారిలోని ఓ అంగడి ముందు ఓ వ్యక్తి పూరీలు చేస్తున్నాడు. కొన్నాళ్ల క్రితం ఆ అంగట్లో చెప్పులు కొన్నట్టు గుర్తు. పైన చెప్పుల అంగడి అని బోర్డు వుంది. ఎదురుగా దేశ విభజన సమయంలో సగం కాలిన హిందుస్తానీల ఇల్లు కూడా వుంది. దాని పైకప్పుకి కాలకుండా మిగిలిన సీలింగ్ ఫ్యాన్ కూడా అలాగే వుంది. మంటల్ని అదే ఆర్పినట్టు ధీమాగా కన్పిస్తోంది. ఇన్ని గుర్తులున్నాయి కాబట్టి ఇది చెప్పుల అంగడే. మరి పూరీల వాడెలా వచ్చాడు?
"పాకిస్తాన్ జిందాబాద్! వేడి వేడి పూరీ ఇమ్మంటారా?" వాడు నన్ను చూసి అడిగాడు. నేను చెప్పుల అంగడి గురించి ఆరా తీశాను. "చెప్పుల అంగడి కూడా వుంది. ఉదయం పూట నేను పూరీలు అమ్ముతాను. పదిగంటలకు చెప్పుల అంగడి తెరుస్తారు. అందరం బతకాలి కదా" అన్నాడు.

అవును మరి భారతీయ శరణార్థులు కూడా ఇక్కడ బతకాలంటే ఇదంతా తప్పదు అనుకుంటూ నేను ముందుకి కదిలాను. కొంత దూరంలో ఒకాయన మట్టిరోడ్డుపై పడి వున్న గాజు ముక్కల్ని ఏరుతూ కన్పించాడు. ఎంత మంచివాడు! జనం కాళ్లకు గుచ్చుకుంటాయని గాజుముక్కల్ని ఏరిపారేస్తున్నాడు. కాని జాగ్రత్తగా గమనిస్తే నేను చూసింది తప్పని అర్థమైంది. అతను గాజుముక్కల్ని ఏరటం లేదు వాటిని రోడ్డుపై చల్లుతున్నాడు. అతనలా ఎందుకు చేస్తున్నాడో నాకు అర్థం కాలేదు. దూరంగా నిలబడి గమనించాను.

చేతిలో వున్న గాజుముక్కలు అయిపోయాక అతను కాస్త దూరంలో చెట్టు కింద వున్న తన

అంగడిలోకెళ్లి కూర్చున్నాడు. ఆ అంగడి బోర్డు ఇలా వుంది. "పాకిస్తాన్ జిందాబాద్! ఇక్కడ సైకిళ్లు, స్కూటర్లకు పంచర్లు వేయబడును".

నేను ముందుకు సాగిపోయాను. ఇంగ్లిషులో వున్న బోర్డుల్ని చెరిపేసి ఉర్దూలో తిరగరాశారు. ఇంగ్లిషు శరీరానికి ఉర్దూ దుస్తులు తొడిగినట్టనిపించింది. దేశాన్ని బట్టి వేషభాషలు కదా! 'షూ హౌస్' అనే బోర్డును చెరిపేసి 'చెప్పుల ఇల్లు'గా మార్చారు. పాకిస్తాన్ జిందాబాద్!

దారిలో ఓ నడిచే హోటల్ ఎదురైంది. నాలుగు చక్రాల బండిపైన ఓ చిన్న హోటల్‌ని ఏర్పాటు చేశారు. పొయ్యి, పెనం, చపాతీల పీటతో పాటు నాలుగు రకాల కూరలు, కబాబ్‌లు సిద్ధంగా వున్నాయి. వేడి వేడి చపాతీలు పెనం మీంచి తీసి ఇస్తుంటే జనం రోడ్డు మీదే నిల్చుని తింటున్నారు. దేశ విభజన వల్ల తినేవారు పెరిగారుగా మరి.

కాస్త ముందుకెళ్లాక ఓ చోట ఒకాయన ఓ చిన్న పిల్లవాణ్ణి పట్టుకొని గొడ్డుని బాదినట్టు బాదుతుండడం కన్పించింది. సంగతేమిటని ఆరా తీశాను.

"వెధవ, గోధుమలు తెమ్మని రూపాయి ఇస్తే ఎక్కడో పారేసుకున్నాడు" అన్నాడాయన కోపంగా.

"ఓ కాగితం ముక్క కోసం పసివాణ్ణి చావబాదుతారా?"నిలదీశాను.

"మీ దృష్టిలో అది కాగితం ముక్క కావచ్చు. కాని దాన్ని సంపాదించాలంటే ఎంత కష్టపడాలో తెలుసా? ఆ కాగితం ముక్కతో నా కుటుంబానికి ఓ పూట గడుస్తుంది" అంటూ అతను మళ్లీ పిల్లవాణ్ణి కొట్టసాగాడు. నాకా పిల్లవాడిపై జాలేసింది. వెంటనే జేబులోంచి రూపాయి తీసిచ్చి వాణ్ణి విడిపించాను.

ఓ మంచి పనిచేశానన్న తృప్తితో ముందుకెళుతుంటే ఓ వ్యక్తి వెకిలిగా నవ్వుతూ పలకరించాడు." ఆ వెధవకి రూపాయి ఇచ్చారా?" అనడిగాడు.

"అవును. రూపాయి కోసం చిన్నపిల్లవాణ్ణి చావబాదుతుంటే చూడలేకపోయాను."

"ఆ పిల్లవాడు వాడి కొడుకే. ఇద్దరూ కలిసి జనం సానుభూతి పొందటానికి రోజూ ఈ నాటకమాడుతుంటారు. ఇదే వారికి బతుకుతెరువు. ఇలా రోజూ నాలుగైదు రూపాయలు సంపాదిస్తారు."
అతని మాటలు విన్న నాకు కళ్లు బైర్లు కమ్మాయి. అంతలో హఠాత్తుగా కోలాహలం మొదలైంది.

దినపత్రికలు అమ్మే కుర్రాళ్లు పేపర్లు మోసుకుని అరుస్తూ పరిగెడుతున్నారు. 'తాజావార్త! ఢిల్లీలో నాయకులపై చెప్పుల వర్షం!' 'వేడివార్త! లక్నోలో ప్రజానాయకుడిపై కుక్కల దాడి', 'ఫలించిన పాకిస్తాన్ జ్యోతిష్కుడి జోస్యం! రెండు వారాల్లో కాశ్మీర్‌కి విముక్తి' అని అరుస్తూ పరిగెడుతున్నారు. నేను 'ఉదయవాణి' , 'స్వర్ణ పాకిస్తాన్' అనే రెండు దినపత్రికల్ని కొన్నాను.

వాటినింకా చదవకముందే ఓ పెద్ద కుక్కలగుంపు మొరుగుతూ రావటం కన్పించింది. అడ్డొచ్చిన వారిని ఆ కుక్కలు కరుస్తాయన్పించింది. నేను వెంటనే పక్కకి తప్పుకున్నాను. ఈ మధ్యనే నాకు కుక్క కరిస్తే పద్నాలుగు ఇంజెక్షన్లు వేసుకున్నాను. ఈ కుక్కలు కూడా నాకు ముహాజిర్లా కన్పించాయి. భారతీయ శరణార్థుల్ని ఆదుకున్నట్టే ప్రభుత్వం వీటికి కూడా శరణార్థి శిబిరాలు ఏర్పాటు చేయాలి.
కుక్కలు వెళ్లిపోయాక తీరిగ్గా ఓ పేపర్ తీసి చదివాను.

కవర్ పేజీ మీద మూడు రంగుల్లో ఓ సినీనటి అర్ధనగ్న ఫోటో వుంది. దానికింద "చూశారా అశ్లీలత!" అని రాసి వుంది. అంతా చూపెట్టి అశ్లీలత అంటే ఎలా? అని కోపంగా పేపర్‌ని కాలవలో పారేశాను. రెండో పేపర్‌లో ఓ చిన్న ప్రకటన నన్నాకర్షించింది - 'నిన్న లాయిడ్స్ బ్యాంకు బయట పార్క్ చేసిన నా సైకిల్ కొత్త సీటును ఎవరో ఎత్తుకుపోయారు. నేనొక బీద ముహాజిర్‌ని. సీటు తీసుకున్న వారు దయచేసి కింద అడ్రస్‌కి తెచ్చివ్వగలరు."

నేను గట్టిగా నవ్వుతూ ముందుకు కదిలాను. ఓ చోట కాలిపోయిన హిందుస్తానీల అంగట్లో ఓ వ్యక్తి ఐసుగడ్డలు పెట్టి అమ్మటం కన్పించింది. కనీసం ఈ రకంగానైనా అంగడికి చల్లదనం చేకూరుతోంది.
చాలా మంది సైకిళ్లపై తిరుగుతున్నారు. మగవాళ్లు సైకిల్ తొక్కుతుంటే బురఖాలో వున్న స్త్రీలు వెనక సీట్లో కూర్చున్నారు. ఓ సైకిల్ మాత్రం స్త్రీ తొక్కుతోంది. పురుషుడు వెనక కూర్చున్నాడు.

బురఖా ధరించిన స్త్రీకి రోడ్డు మీద పడి వున్న ఖర్భూజ తొక్క కనపడలేదు. దాని పైకి టైరెక్కగానే సైకిల్ పక్కకి ఒరిగింది. ఇద్దరూ దబ్బున కిందపడ్డారు. నేను పరుగున వె ళ్లి సైకిల్ పైకిలేపాను. పురుషుడు బురఖాలో ఇరుక్కొని చిర్రుబుర్రులాడాడు.

"మీ సాయం మాకక్కర్లేదు వెళ్ళండి" నన్ను కసురుకుని మూలుగుతూ లేచి నిల్చున్నాడు. తర్వాత ఇద్దరూ ఆదరాబాదరా సైకిలెక్కి వెళ్ళిపోయారు. దారిలో మరో ఖర్భూజ తొక్కి పడి వుంటే వీళ్ల గతేంకాను? అనుకుంటూ ముందుకు కదిలాను. ఎదురుగా కన్పించిన బోర్డు చూసి నవ్వొచ్చింది "పాకిస్తాన్ జిందాబాద్! ముస్లిం స్త్రీకి పరదా అనివార్యం!"
చౌరస్తాకి చేరుకున్నాను. అక్కడి అరుగు మీద వుండాల్సిన విగ్రహం కనపడలేదు. ఆ ఖాళీ అరుగు మీద ఒకతను నిద్రపోతున్నాడు. అతన్ని తట్టి లేపి విగ్రహం ఏమైందని అడిగాను.
"విగ్రహం వెళ్లిపోయిందండి" ఆవలిస్తూ జవాబిచ్చాడు
"నడిచి వెళ్లిందా?" ఆశ్చర్యంగా అడిగాను.
"లేదు, దాన్ని మోసుకెళ్లారు"
"ఎవరు, దొంగలా?"
"కాదు, దాన్నిక్కడ పెట్టినవారే!"
'ఎందుకు?"

నా ప్రశ్నకు అతను జవాబు చెప్పలేక తల గోక్కున్నాడు. అప్పుడే అక్కడికొచ్చిన మరో వ్యక్తి నా ప్రశ్నకు జవాబిచ్చాడు. "పాకిస్తాన్ ఏర్పాటయ్యాక విగ్రహాలకు డిమాండ్ పెరిగిందండి. మంచి ధరకు విగ్రహాన్ని మ్యూజియం వాళ్లకు అమ్మేశారు."

నాకు ఆశ్చర్యమేసింది. రేపు మంచి ధర లభిస్తే బతికున్న దేశభక్తుల్ని కూడా మ్యూజియంకు అమ్మేస్తారేమో!

దారిలో ఓ చోట ఒకాయన కొడుకుని ఎత్తుకొని తిరుగుతున్నాడు. "నాన్నా, నాకు ఛోలే (శనగలు) కావాలి" ఆ పిల్లవాడు అడిగాడు.

"ఛోలే కాదు బాబు 'చనా' అనాలి" కొడుకు మాటని సరిదిద్దాడు తండ్రి.

"చనా అనటానికి ఇది ఢిల్లీ కాదుగా. మేమిప్పుడు పాకిస్తాన్‌లో వున్నాం. ఇక్కడ మనం తినేది 'చనా' కాదు 'ఛోలే' పిల్లవాడు వివరించాడు. జాతీయత మనుషులకే కాదు, పదార్థాలకూ వర్తిస్తుందని పిన్నవయసులోనే వాడికి ఒంటబట్టినట్టుంది.

చివరికి లారెన్స్‌గార్డెన్‌కి చేరుకున్నాను. కాని పార్కునిండా యువకులే వున్నారు. ఒక్క మహిళ కూడా కన్పించలేదు. నాకు ఆశ్చర్యమేసింది.

ఈ తోటలోని ప్రతిమొగ్గా పుష్పంగా వికసిస్తోంది. సుగంధాల్ని వెదజల్లుతోంది. వీటి పరిమళం ఎడారిలో కురిసిన వెన్నెల లాగానే వృథా అవుతోంది. తుప్పు పట్టి బిగుసుకుపోయిన మనసు కిటికీలకు స్పందన అనే కందెనతో తుప్పు వదిలించి కిటికీల్ని తెరవాలి. అలా చెయ్యకపోతే ఇక మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అర్థమే ఉండదు.

ఈ ఆలోచనలతో హఠాత్తుగా నా ఆరోగ్యం చెడింది. ఇక అక్కడ ఒక్క క్షణం కూడా వుండకూడదనుకొని వెనుదిరిగాను.

గేటులో ఒకాయన ఎదురయ్యాడు "జిన్నాగార్డెన్ ఇదే కదండీ?" అనడిగాడు.

"కాదండీ! ఇది లారెన్స్ గార్డెన్" అన్నాను.

"అదేలెండి లారెన్స్ గార్డెన్‌నే జిన్నా గార్డెన్‌గా పేరు మార్చారు"

"పాకిస్తాన్ జిందాబాద్" అనాయాసంగా నా నోట్లోంచి వచ్చింది. ఆయన చిరునవ్వు నవ్వుతూ గార్డెన్‌లోకి వెళ్లిపోయాడు. నేను నిట్టూరుస్తూ పేరు మారిన ఆ నరకం నుంచి బయటపడ్డాను.

## రచయిత పరిచయం

దేశ విభజన సమయంలో తన శక్తివంతమైన కథల ద్వారా మతోన్మాదాన్ని, కుహనా దేశభక్తినీ, స్త్రీలపై అత్యాచారాల్ని తీవ్రంగా ఎండగట్టిన ప్రఖ్యాత ఉర్దూ రచయిత సాదత్ హసన్ మంటో. ఆయన రచనల్ని పాకిస్తాన్ ప్రభుత్వం నిషేధించింది. అప్పుడాయన భావితరాలకు ఓ అమూల్యమైన సందేశమిచ్చారు. "నేను బతికిన కాలం గురించి మీకు తెలియాలంటే నా కథలు చదవండి. అవి భరించలేనివిగా వున్నాయంటే దాని అర్థం ఆ కాలమే అలాంటిదని"

ఉర్దూ మూలం: సాదత్ హసన్ మంటో; అనువాదం: ఆదోని బాషా

[2012 May]